**A అడల్ట్స్ ఓన్లీ కథ!**

# అబ్బ! ఇప్పుడా..?

**ముచ్చర్ల రజనీ శకుంతల**

మువ్వుతో ముడిపడితే... తలంబ్రాలు
మనసు తడబడితే బిడియా ే మజిలీలు
తనువు తపన పడితే కౌగిళ్ళే ానజల్లు
ఏకమయ్యే వేళ మంత్రాక్షర ం పొదరిల్లు...!

అంతవరకూ రాసిన కవితని మ ేసారి ముచ్చటగా చూసుకుంది మానస. మరో సారి చదివింది. తృప్తిగా అనిపించి త ంవాత లైన్లు రాయడానికి సిద్ధపడింది.

సరిగ్గా అప్పుడే బయట నుండి తం ి గొంతు వినపడింది-

''అమ్మా మనసా! ఏం చేస్తున్నావ్... చ ువుతు న్నావా?'' అంటూ.

రాసిన కాగితాన్ని గబగబా దిండు కింద దా ంది. ఇప్పుడు తండ్రికి తెలిస్తే పెద్ద క్లాసు పీకుతాడని ి ంసు. చదువుకోకుండా, ఏమిటీ చెత్తరాతలు... డ ులో స్తాయా.. పెళ్ళైనా! అంటూ తిడతాడు.

అందుకే మానసకి కవితలు, కథలూ రా ాలని వున్నా బలవంతాన ఆగుతుంది. లేదా అప్పుడ ుడు ఇలా దొంగచాటుగా రాస్తుంది.

మానస డిగ్రీ చదువుతోంది. ఫైనలి ంర్. తండ్రంటే చెప్పలేనంత భయం.

ఇప్పటి పిల్లల్లా ఫాస్ట్ కాదు. తల్లిదండ్రుల అ ాజ్ఞలలో పెరిగిన పిల్ల. తన ఈడు పిల్లలు ఎలా క్ల ులు బంక్ చేసేది, ఎలా సినిమాలకి, డిస్కోథెక్‌లకి ్ళేది తెలుసు. తనకీ వెళ్ళాని వున్నా, ఇంట్లో కట్టుదిట్ట ాలన కామ్‌గా ఉండిపోతుంది.

★ ★ ★

ఫైనలియర్ ఎగ్జామ్స్ రాస్తుండగానే ఓ ంచి సంబంధం వస్తే మూడుముళ్ళు వేయించేశారు ి దం డ్రులు.

శరత్ అన్ని విధాల నచ్చాడు మానసకి. కేవల తన అందం చూసి పెళ్ళికి ఒప్పుకున్నాడని కించిత్ ్యం కూడా.

హమ్మయ్య! ఇక నాన్నకి భయపడే అవసరం లేదు. హాయిగా శ్రీవారితో హైదరాబాద్ చెక్కేసి కథలు రాసుకోవచ్చు అను కుంది మనసులో మానస.

అందమైన ప్రకృతిని చూసినా, ఓ మంచి సినిమా చూసినా మానస మనసు కథలు రాయాలనే కోరిక కలి గేది. మొదటి రాత్రే భర్తకు చెప్పింది. తనకి కవితలు, కథలు రాయడం ఇష్టమని.

''ఇంకేం! రోజూ నేను ఆఫీ సుకి వెళ్ళాక రాసెయ్!'' అన్నాడు ముద్దు పెట్టుకుంటూ.

''మరి మీరేం అనరు కదా!'' అమాయకంగా అడిగింది.

''నో... ఇప్పుడు రాస్తానంటే 'అబ్బా! వద్దు' అంటానుగానీ నేను లేనప్పుడు నీ ఇష్టం'' అన్నాడు తేలిగ్గా.

''అంటే నాకు వేళాపాళా తెలీదనా?'' అంది ఉక్రోషంగా.

''ఇప్పుడీ వాదన అంత అవసరమా..'' అంటూ మరింకేం మాట్లాడనివ్వలేదు శరత్.

అతని ఆత్రుతకి నవ్వు కుంది.

★ ★ ★

మొదటి నెల రోజులు ఇట్టే గడిచి పోయాయి. ప్రతి రోజూ శరత్ ఆఫీస్ నుండి వస్తూనే ఎక్కడికైనా బయటికి తీసుకు వెళ్ళేవాడు.

ఓ రోజు సినిమా, మరో రోజు టాంక్‌బండ్, మరో నాడు లుంబినీ పార్క్, ఇంకోరోజు బిర్లామందిర్... అలా రోజూ ఎక్కడికో దగ్గరకి తీసుకు వెళ్ళేవాడు. వచ్చే ట ప్పుడు నైట్ డిన్నర్ హోటల్‌లో. అలా.. అలా.. లైఫ్ రొమాంటిగ్గా, లవ్లీగా సాగిపోతోంది.

మానసకి దేనికీ లోటు లేదు.

అపురూపంగా చూసుకునే శరత్, ప్రతిరోజూ ఆఫీస్ నుంచి వచ్చేప్పుడు స్వీట్స్, షాపింగ్‌కి వెళ్ళినప్పుడల్లా కొత్తచీరలు. మానసకి ఇప్పుడు శరత్ లోకమే. కథలూ,



కవితలూ పక్కన పెట్టేసింది. అసలు యాలనే ఆలోచనలే రాలేదామెకు. ఆఫీస్‌కి వెళ్ళి గం కూడా కాదు ఫోన్ వచ్చేస్తుంది మానసకు-

"డార్లింగ్! ఏం చేస్తున్నావ్?" అంటూ.

"ఇప్పుడే కదండీ వెళ్ళారు. ఏం స్తాను ఇల్లంతా సర్దుతున్నాను"

"పోనీ వచ్చేయనా?"

"ఎందుకు?" చిరుకోపంగా అడిగింది.

"అదేనోయ్..! రాత్రి కోటాలో ంత మిగిలిపోయిందిగా! పూర్తి చేద్దామని.." చిలిపి అనేవాడు.

"ఛీ..మీకు బొత్తిగా సిగ్గులేదు.. నతల ఎవరూ లేరా?"

"ఉంటే ఏంటిట! నా పెళ్ళాం.. ఇష్టం.." రెచ్చిపోతూ అనేవాడు శరత్.

"సరే! సరేగానీ, నాకు బో త పనుంది. వుంటాను.."

"ఏయ్! మొద్దూ! తయారయి డు. మంజులో టికెట్స్ తీసుకొస్తున్నా! కపుల్ స్..ఎంజాయ్ చేద్దాం!"

"అన్ని సినిమాలు చూసేసాం క ీ!"

"మనం సినిమాకోసమటోయ్ ది"

"ఛ..బొత్తిగా సిగ్గు లేకుండా పోత ంది"

"సిగ్గెందుకోయ్..అవునూ! రా టే సరిగా కోపరేట్ చేసినట్టు లేవ్.."

"ఆపండి ప్లీజ్!"

"అరె! మన టెలిఫోనూ, వ ష్టం..అయినా వీడియో వద్దంటావ్! ఆడియో కూడ ప్పేనా?"

"తప్పయింది మహానుభావా! స ఇక ఉంటా!" అంటూ నవ్వుకుంటూ ఫోన్ పెట్టేసిం

★ ★ ★

ఆఫీస్ నుండి వచ్చేటప్పుడు శరత్ నిమా టికెట్స్ తీసుకుని వచ్చాడు. మానస తయారై వుంది. వైట్ కలర్ పెయింటింగ్ శారీ, మ్యాచి పెయింటింగ్ బ్లౌజ్.

పెరట్లో పూసిన విరజాజులు ాలకట్టి తల్లో తురుముకుంది. మానసని చూడ్డంత విజిల్ వేశాడు శరత్. మానస వేడి వేడి సగ్గుబియ్య ఉప్మా అందించింది.

"మానసా! నిన్నిలా చూస్తోంటే సినిమాకి వెళ్ళబుద్ధి కావటం లేదోయ్! హాయిగా వెన్నెల్లో డాబా మీద కూర్చుని కబుర్లు చెప్పుకోవాలని వుంది.." అన్నాడు దగ్గరకు లాక్కుంటూ.

"సరే! మానేద్దాం!" అంది.

"నేనేం చెప్తే అది చేసెయ్యడమేనా? నీకంటూ యిష్టాల్లేవా?" జడలోని పూలు వాసనచూస్తూ అన్నాడు.

"మీ ఇష్టమే నా ఇష్టం" అంది నవ్వుతూ.

సినిమా ప్రోగ్రాం కాన్సిల్ చేశాడు. టిఫిన్ చేసి ఫ్రెషప్ అయ్యాడు. తెల్లటి కుర్తా, పైజమా వేసుకున్నాడు.

"మనసా! దా! డాబాపైకి వెళ్దాం.." అన్నాడు చాప, దిండు తీసుకుని మెట్లెక్కుతూ.

"వస్తున్నానండీ..!" అంటూ బుట్టలో మిగిలిన విడిపూలు, దారపురీలు పట్టుకుని వచ్చింది.

ఇద్దరూ డాబాపైకి వెళ్ళారు. లైటు వేసి వచ్చాడు శరత్. దిండు పైన శరత్ తల పెట్టుకుని పడుకుంటూ-

"మనసా! నీ రాకతో నా లైఫే మారిపోయింది తెలుసా!" అన్నాడు పక్కనే కూర్చుని పూలు మాల కడుతున్న మానస ముంగురులు సవరిస్తూ.

"అవునండీ! ఎప్పుడూ చదువూ, ఇంట్లో పనులు, నాన్నగారి కేకలతో గడిచిపోయిన నాకు మీ భార్యనయ్యాక పూర్తిగా నా లోకమే మారిపోయింది తెలుసా. ప్రతిరోజూ లేచిన దగ్గర నుండి మీ పనులు, మీ ఆలోచనలతోనే సరిపోతోంది. జీవితం ఇలాగే హాయిగా, నిశ్చింతగా గడిచిపోతే బావుణ్ణనిపిస్తోంది."

వైట్ బ్లౌజ్ అంచును చేత్తో సవరిస్తూ.."అవునూ! మన మొదటిరోజు నువ్వేదో కథలూ, కవితలూ రాస్తానని చెప్పావు. ఎంత వరకూ వచ్చింది?" అడిగాడు పమిట చెంగు తప్పిస్తూ.

"ఇప్పుడంత తీరిక ఎక్కడండీ? ఏదో ఒక పని సరిపోతోంది. రాయాలి. ఎలాగైనా..అది నా చిరకాల కోరిక.."

"పోనీ..ఇప్పుడు వెళ్ళి కాగితాలు, పెన్ను తెచ్చుకో! ఇక్కడ కూ రాసుకో. నిన్నిలా రాస్తూండగా నాకు చూడాలని కూడా.."

"అబ్బ..యిప్పుడా! ఇంత మంచి సమ రొమాంటిగ్గా గడపాలి గానీ.."

"అబ్బో! నీకూ మాటలొచ్చినట్టుం" అంటూ దగ్గరకి లాక్కున్నాడు.

ఒళ్ళోని పూలన్నీ అతని మీద పడ్డాయి. రెండు గుప్పిళ్ళతో పూలని ఆమెపై జల్లాడు.

"ఇంకెందుకోయ్ టైమ్ వేస్ట్ మాలకట్టి. ఎ నలిగిపోయేవేగా.." అన్నాడు హస్కీగా.

"అయితే మాల కట్టొద్దా.."

"ఊహూ..!" అంటూ మిగిలిన బు పూలన్నీ ఆమెపైన చల్లేశాడు.

కిలకిలా నవ్వింది మానస.

★ ★ ★

నాలుగేళ్ళు గడిచాయి. వాళ్ళ రొమాంటిక్ కా నికి గుర్తుగా శ్రీయ, బబ్లూ పుట్టుకొచ్చారు.

అయినా మానస, శరత్‌లో ఏం మార్పు రా

అంతే రొమాంటిక్‌గా వున్నారు. వయసు వ రాలకుగానీ, మనసులకి కాదని వాళ్ళని చూస్తే అవుతుంది.

★ ★ ★

కాలం ఎవరెలా వున్నా ఆగదు.

ముప్పయ్యేళ్ళపైనే అయింది వారి అ దాంపత్యం.

శ్రీయ, బబ్లూ ఇప్పుడు స్టేట్స్‌లో వున్నారు.

వాళ్ళ పిల్లల్ని మాత్రం అమ్మమ్మ, తాతయ్య వదిలేసారు.

మనవల్ని చూసుకుంటూ మానస, శరత్ గడిపేస్తున్నారు.

ఆరోజు..

మనవలు నలుగురూ స్కూళ్ళకు వెళ్ళారు.

"మానసా! ఇప్పుడు ఖాళీనే కదా! కథలూ తలూ కనీసం యిప్పుడైనా రాయొచ్చుగా!" అ శరత్.

మానస కళ్ళద్దాలు సవరించుకుంటూ భ త చదువుకుంటోంది.

భర్త మాటలకి నవ్వుతూ..

"మీరిలా అడగడం..నేను తర్వాత రాస్తానని యడం అలవాటయిపోయింది కదూ!"

"అవును! నీ చిరకాల కోరిక కదా! వెళ్ళు రాసుకో" అన్నాడు ప్రేమగా.

"అబ్బా! యిప్పుడా! మనవలొచ్చే వేళయిం. వాళ్ళకి టిఫిన్స్ రెడీ చెయ్యాలి" అంటూ వంటిం వెళ్ళిపోయింది మానస.

శరత్ నవ్వుకున్నాడు.

'అవును! అందరూ కథలు రాసేస్తానని మొద డితే పాఠకులు భరించొద్దూ... నిజమే! అది ఒక . అందరికీ ఆ విద్య రాదు' అనుకున్నాడు మనస్ఫూర్తిగా.

☆

## నెగటివ్ రోల్స్ ో రమ్య

ఎన్నో గ్లామర్ పాత్రలు షించిన రమ్యకృష్ణ నరసింహ, పంచతంత్రం సినిమాల్లో నెగటివ్ షేడ్స్ వున్న కేరక్టర్స్ చేసి మెప్పించింది. ఈ విష మై రమ్య మాట్లాడుతూ- 'అవును. నెగటివ్ రోల్స్ కూ చేసి మెప్పించగలననే నమ్మకం నాకుంది. నెగటివ్ షే అని వదిలేస్తే నాకింత పేరు వచ్చేది కాదుగా' అంది గ సుగా.

-వాసంతి

